# ఆర్థిక అక్షరాస్యత పెంపునకు చర్యలు

- ఆర్‌బీఐ రీజినల్ డైరెక్టర్ చిన్మయ కుమార్
- నారాయణరావుపేట, గౌరారంలో అవగాహన సదస్సులు

సిద్దిపేటరూరల్/వర్గల్(గజ్వేల్): ఆర్థిక అక్షరాస్యత తోనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టమవుతుందని ఆర్‌బీఐ రీజినల్ డైరెక్టర్ చిన్మయకుమార్ అన్నారు. గ్రామీణుల్లో ఆర్థిక నైపుణ్యత పెంపునకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. బుధవారం నారాయణ రావుపేట మండల కేంద్రంలో యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో వినియోగదారులకు, రైతులకు, మహిళా సంఘాల సభ్యులకు అవగాహన సద స్సును నిర్వహించారు. అలాగే వర్గల్ మండలం గౌరారంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్థిక అక్షరాస్యత అవగా హన సదస్సునకు ఆయన ముఖ్యఅతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు రుణాలు, సేవింగ్స్, పెట్టుబడులు, ఆర్థిక రక్షణ, బీమా, పెన్షన్, తదితర సాంఘిక భద్రత అం శాలపై ప్రజల్లో చైతన్యం కలిగిస్తున్నట్లు పేర్కొ న్నారు. ఖాతాదారులు తమ ఖాతాల పునరుద్ధరణ (రీ-కేవైసీ)తోపాటు, డిజిటల్ లావాదేవీలు చేపట్టా లన్నారు. వినియోగంలో లేని బ్యాంకు ఖాతాలు రద్దుచేసుకోవాలని, అవి దుర్వినియోగమయ్యే అవకాశముందన్నారు. సైబర్ మోసాల బారినపడ కుండా జాగ్రత్త వహించాలని, ఓటీపీ, పాస్‌వర్డులు ఇతరులకు చెప్పొద్దని, అనవసర లింకులు ఓపెన్ చేయొద్దని సూచించారు. ఖాతాదారులకు బ్యాం కులు అత్యంత ప్రాధాన్యతనిస్తాయని, బ్యాంకర్లు సమస్యలు సృష్టించి ఇబ్బంది కలిగిస్తే అక్కడి ఫిర్యాదు బాక్సులో లెటర్ వేయాలని, అవసరమైతే ఒంబుడ్స్‌మెన్‌కు ఫిర్యాదు చేయొచ్చని వివరిం చారు. అంతకు ముందు బ్యాంకుమిత్రలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించి వారితో మాట్లాడారు. విషయ పరిజ్ఞానంపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బీఐ జనరల్ మేనేజర్ సుప్ర భాత, ఏజీఎమ్ గోమతి, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ హరిబాబు, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజినల్ మేనేజర్ ఉదయ్ కిరణ్, బ్రాంచ్ మేనేజర్ నర్సింలు, మహిళలు, ఖాతాదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



వర్గల్: గౌరారం సదస్సులో బ్యాంకు మిత్రలతో మాట్లాడుతున్న చిన్మయకుమార్, జీఎం సుప్రభాత్